

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 01 ఫిబ్రవరి 2024




# గద్దరన్న జీవితమే ఓ పోరాటం





శతఘ్ని న్యూస్: 'ఆతడు అనేక ప్రజా యుద్ధముల ఆరితేరిన యోధుడు...' అనే మాటలు ప్రజా నౌక దివంగత గద్దర్ గారికి అన్వయించడం అతిశయోక్తి కాబోదని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. పోరాటమే జీవితం.. జీవితమే పోరాటంగా జీవన యానం సాగించిన విప్లవకారుడు శ్రీ గద్దర్. మంది మాటలను పాటలుగా కూర్చి, ఆ పాటలనే తూటాలుగా పేర్చి జనం కోసం జనారణ్యంలో యుద్ధమొనరించిన సైనికుడు శ్రీ గద్దర్. ఎప్పుడు కలిసినా తమ్ముడా అంటూ పలకరించే ఆయన పలకరింపు నా గుండెకు చేరువుగా గోచరిస్తుంది. నీ నాయకత్వం యువతకు నేడు అవసరం అని ఆయన చివరి క్షణాలలో చెప్పిన మాటలు నాలో సదా మారుమోగుతుంటాయి. శ్రీ గద్దర్ గారి జయంతి సందర్భంగా నా పక్షాన, జనసేన పక్షాన ఆయనకు నివాళి అర్పిస్తున్నానని జనసేనాని తెలిపారు.

# "బర్ల"తో "బత్తుల" ఆత్మీయ భేటీ





శతఘ్ని న్యూస్: రాజానగరం: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బర్ల బాబురావుని వారి స్వగృహం నందు రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ గౌరవపూర్వకంగా కలిసి, వారికి పుష్పగుచ్చం ఇచ్చి, దుస్సాలువతో చిరు సత్కారం అందజేసి, పలు విషయాలపై ఆత్మీయ పూర్వకంగా చర్చించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. జనసేన తెలుగుదేశం పార్టీల పొత్తులో భాగంగా రాజానగరం నియోజకవర్గ అసెంబ్లీ స్థానాన్ని జనసేన పార్టీకి కేటాయించిన సందర్భంగా.. వారి యొక్క సేవలు, సలహాలు, సహాయ సహకారాలు జనసేన టీడీపీ ఉమ్మడి పార్టీకి ఉండాలని, అలాగే తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలనీ.. రానున్న ఎన్నికలలో విజయం సాధించడానికి సహాయ సహకారాలు అందించాలని బర్ల బాబురావుని మర్యాదపూర్వకంగా కోరడం జరిగింది. అనంతరం బర్ల బాబురావు సానుకూలంగా స్పందిస్తూ.. అన్ని విధాలుగా నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ మీకు ఉంటాయని తెలియజేస్తూ.. జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రానున్న ఎన్నికల్లో కలిసికట్టుగా, సమిష్టిగా కృషి చేద్దామని తెలియజేసారు. తెదేపా, జనసేన పార్టీల ఉమ్మడి ధ్యేయం వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే అని తెలియజేసారు. రాష్ట్రాభివృద్ధి రెండు పార్టీలతోనే సాధ్యమన్నారు. శ్రీ చంద్రబాబు గారు, శ్రీ పవన్ కళ్యాణ్ గార్ల నిర్ణయాన్ని గౌరవిస్తూ.. జనసేన, టిడిపి ఉమ్మడి కార్యాచరణతో రాజానగరం నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో విజయం సాధించి, అవినీతి వైస్సార్సీపీ పార్టీని గద్దె దింపుదామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

# పవన్ ఆశయాలను కొనసాగించడమే మన లక్ష్యం: బొర్రా

శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి, జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయాలకు, లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి జనసైనికుడు, వీర మహిళ పనిచేయాలని జనసేన సత్తెనపల్లి సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు అన్నారు. సత్తెనపల్లి పట్టణం జనసేన కార్యాలయంలో జరిగే నియోజకవర్గ విస్తృత స్థాయి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఏది చెప్పిన చేయటానికి ప్రతి జనసైనికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పోతయిన మరేదైనా అంశమైన ఆయన అడుగుజాడల్లో నడవాలని, అనుసరించాలని హితవు పలికారు. జనసేన పార్టీ ఒక కులాలు మతానికో వర్గానికి సంబంధించింది కాదని, బడుగు బలహీన వర్గాలు ముస్లింలు ఎస్సీ ఎస్టీల తరుపున ప్రశ్నించే గొంతుక అవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యంగా ప్రజల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని పవన్ కళ్యాణ్ ఉంటుందన్నారు. గ్రామ గ్రామానికి పవన్ కళ్యాణ్ కార్యాచరణను వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త తీసుకోవాలన్నారు. ఏ పార్టీ అధికారంలోకి రావాలన్న అన్ని వర్గాల వారు అన్ని మతాలవారు, అన్ని ప్రాంతాలవారు విశ్వసించాలి అన్నారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా చేయటమే లక్ష్యంగా ప్రతి జనసైనికుడు పరిచయాలన్నారు. ఈ సమావేశం అనంతరం బృగుబండ అధ్యక్షులుగా గుంజి నాగరాజు, ఉపాధ్యక్షులుగా ఇంకొల్లు గురువిష్ణు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం జనసేన కార్యకర్త రఫీ పుట్టినరోజు సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు బొర్రా. ఈ సమావేశంలోఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, మున్సిపల్ కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, ముప్పాళ్ళ మండల ప్రెసిడెంట్ సిరిగిరి పవన్ కుమార్, రూరల్ మండల్ ప్రెసిడెంట్ నాదెండ్ల నాగేశ్వరరావు, రాజుపాలెం మండలం ప్రెసిడెంట్ తోట నరసయ్య, నకరికల్లు మండల ప్రెసిడెంట్ తాడువాయి లక్ష్మి, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు భక్తుల కేశవ, జనసైనికులు దార్ల శ్రీనివాస్, అంపిరాయన్ రాజశేఖర్, సీనియర్ కాపు సంఘ నాయకులు కడియం అంకమ్మరావు, వీర మహిళలు గట్టు శ్రీదేవి నామాల పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



# స్థానికులకు ప్రాధాన్యత కల్పించాలి: పితాని బాలకృష్ణ





శతఘ్ని న్యూస్: కాకినాడ జిల్లా, ముమ్మిడివరం నియోజకవర్గం: తాళ్లరేవు మండలం, చొల్లంగి గ్రామంలో ముమ్మిడివరం నియోజకవర్గానికి సంబంధించిన సుమారు 4 ఎకరాల ప్రభుత్వం భూమిని ఇండ్ల స్థలాల కోసం కాకినాడ రూరల్ వారికి కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ చొల్లంగి గ్రామ ప్రజలు,జనసేన పార్టీ నాయకులు పితాని బాలకృష్ణకి మొర పెట్టుకోవడం జరిగింది. తక్షణం ఈ విషయంపై జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ స్పందించి ముమ్మిడివరం నియోజకవర్గంలో ఉన్న భూములు వేరే నియోజకవర్గానికి కేటాయించడంపై గ్రామస్తుల తరపున గ్రామంలో ఉన్న లబ్ధిదారులకు ఇవ్వకుండా వేరేవారికి ఇవ్వడంపై తీవ్రంగా మండిపడ్డారు. ఇక్కడ ఉన్న లబ్ధిదారులకు మాత్రమే ఇళ్ల పట్టాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జక్కంశెట్టి బాలకృష్ణ (పండు), అత్తిలి బాబురావు, సుంకర రామచంద్రరావు, దూడల స్వామి, అంకన ఆంజనేయులు, వెలుగుబంట్ల సూరిబాబు, కనకాల పెద్దబాబు, పితాని రాజు, వెలుగుబంట్ల వీరేంద్ర, బొబ్బిలి ఫణీంద్ర, జనసేన నాయకులు, చొల్లంగి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజేశ్వరరావు బొంతు ఆధ్వర్యంలో జనసేనలో చేరన యువత



శతఘ్ని న్యూస్: రాజోలు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాజోలు నియోజకవర్గం సీట్ జనసేనకి కేటాయించిన సందర్భంగా ఆనందంతో బుధవారం డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం లో అంతర్వేది దేవస్థానం గ్రామం నుండి జనసేన నాయకులు రాజేశ్వరరావు బొంతు ఇంటికి వచ్చి జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు. రాజేశ్వరరావు మాట్లాడుతూ మీరు జనసేన పార్టీలో జాయిన్ అయినందుకు అభినందిస్తూ వచ్చే తెలుగుదేశం జనసేన ప్రభుత్వంలో మీ అందరికీ మంచి జరుగుతుంది మీ అందరికీ పవన్ కళ్యాణ్, చంద్రబాబు అండగా ఉంటారని చెప్పారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 01 ఫిబ్రవరి 2024







## ఇమ్మడి కాశీనాధ్ పాదయాత్రకు అడుగడుగునా బ్రహ్మరథం

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, మార్కాపురం పట్టణం నుంచి వెలిగొండ ప్రాజెక్ట్ మరియు ప్రత్యేక జిల్లా కోసం జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాధ్ తలపెట్టిన పాదయాత్ర మూడవ రోజు కొనకనమిట్ల గ్రామం నుండి బయలుదేరి పొదిలికి పట్టణానికి చేరుకోవడం జరిగింది. అనంతరము పొదిలి చెక్ పోస్టు నుండి పొదిలి టౌన్ నందు పాత బస్టాండ్ సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ కందుల నారాయణరెడ్డి వారి నాయకులు, కార్యకర్తలతో పాదయాత్రలో పాల్గొని వారి యొక్క మద్దతుని తెలియజేశారు. ఈ పాదయాత్రకు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు బ్రహ్మరథం పట్టారు.





## సెర్ప్ ఉద్యోగుల దీక్షకు మద్దతు తెలిపిన డా.వంపూరు గంగులయ్య



శతఘ్ని న్యూస్: పాడేరు, గ్రామీణ పేదరిక నిర్మూలన సెర్ప్ ఇందిరా క్రాంతి పథకం ద్వారా ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాలు చేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు నెరవేరుస్తూ ఈరోజు గ్రామీణ ప్రాంత మహిళలకు ఎంతో సేవలు అందిస్తున్న ఉద్యోగుల డిమాండ్లు న్యాయబద్ధమైనవి. వైసీపీ ప్రభుత్వంలో అన్ని శాఖాల ఉద్యోగులు నిరహారదీక్షాలు, ర్యాలీలు, ధర్నాలు పేరున ఇవాళ రోడ్డెక్కుతున్నారు కారణం ఇవాళ రాష్ట్రానికి చేతగాని ముఖ్యమంత్రి కారణం వైసీపీ పాలనలో అనేక వర్గాల ప్రజలు అనేక శాఖల ఉద్యోగులు వారి ఉద్యోగ భద్రతకు భరోసాలేదు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం కాపాడుకోవడానికి అనేకమైన కుళ్లు కుతంత్రాలు రాజకీయాలు చేయడమే తప్పితే ప్రజల కోసం నిత్యం శ్రమించే ఉద్యోగుల భద్రత వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని ఏమాత్రం ఆలోచన చేసిన దాఖలాలు లేవు ఏదైనా అనుకుంటే ఉద్యోగులపై రకరకాల చట్టాలు ప్రయోగించి భయభ్రాంతులకు గురిచేయడం వైసీపీ ప్రభుత్వం నిరంకుశ విధానానికి నిదర్శనం.అందుకే మేము జనసేన తరుపున సెర్ప్ ఉద్యోగులకు వారి ఉద్యమానికి బేషరతుగా మద్దతు తెలుపుతున్నామన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను కచ్చితంగా నెరవేర్చేందుకు ప్రభుత్వం అంగీకరించాలి సత్వరమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలన్నారు. జనసేనపార్టీ నాయకులు సుర్ల సుమన్, మజ్జి సత్యనారాయణ, ముదిలి సుబ్బారావు, తదితర జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## క్రియాశీల సభ్యత్వ కిట్ల పంపిణీ



శతఘ్ని న్యూస్: పెడన, జనసేన పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన క్రియాశీల సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగంగా గూడూరు మండలం జక్కంచర్ల గ్రామంలో క్రియాశీల సభ్యత్వం నమోదు చేసుకున్న జన సైనికులకు పెడన నియోజకవర్గం జనసేన పార్టీ నుండి కిట్లు పంపిణీ చేయడం జరిగింది. జనసేన పార్టీలో పనిచేసే ప్రతీ కార్యకర్తను పవన్ కళ్యాణ్ తన కుటుంబ సభ్యులుగా భావించి, కార్యకర్తల దృష్టిలో పెట్టుకుని క్రియాశీల సభ్యత్వాన్ని ప్రవేశపెట్టారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి వ్యక్తికి ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సదుపాయం ఉంది. ఈ కార్యక్రమానికి పెడన జనసేన నాయకులు ఎస్ వి బాబు, కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిన హరి రామ్, మండలాధ్యక్షులు దాసరి ఉమా సాయిరాం, గల్లా హరీష్, శ్రీరాం సంతోష్, చీర్ల నవీన్ కృష్ణ, కనపర్తి వెంకన్న, సమ్మెట గణపతి, అబ్దుల్ నజీర్, మత్తి పూర్ణచంద్రరావు, ఆత్మూరు సుబ్బారావు, బావిశెట్టి సుబ్బయ్య, వెన్నా శ్రీనివాసరావు, ఆత్మూరు శేషగిరిరావు, బాదర్ల శ్రీనివాసరావు జనసైనికులు మరియు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పి.కమల నాయుడు జన్మదిన వేడుకలు

శతఘ్ని న్యూస్: బొబ్బిలి, మాతృభూమి సేవా సంస్థ బొబ్బిలి ఇంచార్జి పి.కమల నాయుడు(పండు) ఆహ్వానం మేరకు వారి జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, బొబ్బిలి మండల అధ్యక్షులు సంచాన గంగాధర్ మరియు పోతల శివశంకర్ సందర్శించడం జరిగింది.



## కూరేటి అశోక్ కు అండగా నిలచిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: రేపల్లె నియోజకవర్గం: చెరుకుపల్లి మండలం, ఆళ్ల వారి గ్రామంలో కొందరు ఆకతాయిలు జనసేన పార్టీ సానుభూతి పరుడు ఐనటువంటి కూరేటి అశోక్ రామదాసు వరి కుప్పలను తగలబెట్టడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఆ గ్రామ జనసేన పార్టీ నాయకులు గాజుల ఓంకార్, ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు చేతుల మీదగా ఆ రైతు కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సమన్వయకర్త మత్తి భాస్కరరావు, రేపల్లె పట్టణ అధ్యక్షులు రామిశెట్టి మహేష్, బండారు సీతారామయ్య, ఆళ్ల భాస్కర్ నాయుడు, హనుమకొండ ప్రదీప్, గొల్లపూడి నాగరాజు, చవ్వాకుల పిచ్చయ్య, చవ్వాకుల రామకృష్ణ, సోమరావుతో తారక రామారావు, రంగిశెట్టి వెంకటేశ్వరరావు, చవ్వాకుల సుబ్బారావు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 01 ఫిబ్రవరి 2024




## దాడిని ఖండించిన రెడ్డి అప్పల నాయుడు




శతఘ్ని న్యూస్: దెందులూరు నియోజకవర్గంలోని వైసీపీ నాయకుల దాడిలో తీవ్రంగా గాయపడిన తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ పసుమర్తి మధు, తాట సత్యనారాయణ, రాజేష్ లను ఆయుష్ హాస్పిటల్ లో ఈరోజు రెడ్డి అప్పల నాయుడు పరామర్శించారు. సంబంధిత వైద్యులతో మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గంలో పెదవేగిలో జరుగుతున్న అక్రమ పోలవరం కుడి కాలువ గ్రావెల్ తవ్వకాల్ని అడ్డుకున్న తెలుగుదేశం పార్టీ నాయకుల పైన వైఎస్ఆర్సిపి గుండాలు అతి దారుణంగా దాడి చేయడం అమానుషమని, ఇటువంటి ఘటనలు ఈ జిల్లాలోనే ఎప్పుడూ జరగలేదని, ఈరోజున వైసీపీ ప్రభుత్వం కడప పులివెందుల ఫ్యాక్షనిస్టుని దెందులూరులో అమలు చేస్తున్నారని రెడ్డి అప్పల నాయుడు మండిపడ్డారు. కొంతమంది మర్డర్ చేయడంతో ప్రజలు భయభ్రాంతులకు గురిఅవుతున్నారని, మళ్లీ మీకు అధికారంలోకి రావాలనే కోరిక ఏదైతే ఉందో ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని, ఇలాంటి సంస్కృతికి ఎవరు పాల్పడినప్పటికీ స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే దీనిని అరికట్టాలని, ఇది సరైన సంస్కృతి కాదని, ఇది ఇక్కడితోనే ఆగిపోదని, ఇక్కడి నుండి పరస్పర దాడులు ప్రజలకు గాని మీకు గాని ఏ విధమైన శ్రేయస్కరం కాదని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎక్కడైనా తప్పులు ఉంటే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి గాని భౌతిక దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు..?? ఇది గూండాగిరిని తలపిస్తుందని దీనిని జనసేన పార్టీ నుండి తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి సంస్కృతికి స్వస్తి పలకాలని, వ్యవస్థను సరైన మార్గంలో నడిపించాలని,ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఓట్లు దండుకునే ప్రక్రియను మానుకోవాలని జనసేన పార్టీ నుండి హెచ్చరిస్తున్నామని, ఇది మళ్ళీ పునరావృతం అయితే ఇదే పరిస్థితి మీకు వస్తుందని, దీనిపై పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. పోలీసుల దగ్గర ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుంది. ఈ భౌతిక దాడిలో పాల్పడిన వైసిపి గుండాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## సుండుపల్లె మండలంలో జనంలో జనసేన



శతఘ్ని న్యూస్: రాజంపేట, బుధవారం ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం సుండుపల్లె మండలంలో జనంలో జనసేన కార్యక్రమం జి.రెడ్డి వారి పల్లె పంచాయతీ కోనంకివారి పల్లె, హరిజనవాడలలో జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు మరియు జనసైనికులు ఇంటింటికి ప్రచారం చేసి పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ఎన్నికల గుర్తు "గాజు గ్లాస్"ను వివరించి కరపత్రాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను సేకరించి రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన పార్టీ ద్వారా పరిష్కారం చూపుతామని జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లె మండల నాయకులు చింతల రామకృష్ణ, ఒంటేరు రాజ, సలీం, మున్నా, మనోహర్ , శ్రీను రాజు, మదు, మదన్ కుమార్, సుంకర సుధారాణి, నారాయణ, వెంకయ్య, మదన్, మహమ్మద్, ఫరూఖ్, నవీన్, సులేమాన్, చెంగల రావు నాయక్, సురేష్, ప్రసాద్, నాగరాజ ,చంద్రశేఖర్,రమణ, రవి, రాము, వెంకట్, హరీష్, చంద్రశేఖర్, విజయ్, రెడ్డి శేఖర్, నాగార్జున, గురు ప్రసాద్, బాస్కర్, మౌలాళి, పరమ, రఘురామ రాజు, అబ్దుల్లా, కిషోర్, రవితేజ, సాయి, హరీష్, బాబు, రామయ్య, మరియు మాజీ సరపంచ్ సమ్మెట శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాముల చంద్రమౌళి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న రామ శ్రీనివాస్



శతఘ్ని న్యూస్: రాజంపేట: అన్నమయ్య జిల్లా (ఉమ్మడికడపజిల్లా), టి. సుండుపల్లి మండల పరిధిలోని రాయవరం గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు, క్రీడాకారుడు, మాజీ హోంగార్డు మరియు తరుణం రిపోర్టర్ పాముల చంద్రమౌళి దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా వారి కుటుంబ సభ్యులతో కలిసి రాజంపేట అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాస్ ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, జనసైనికులు, ప్రముఖులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, స్థానికులు, చుట్టుపక్కల గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా కలెక్టర్ కు జనసేన వినతి

శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో రెండవ డివిజన్ కల్పనా జోష్, భాగ్యనగర్, బిందెల కాలనీలలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించకపోవడం వల్ల నరకయాతన అనుభవిస్తున్న ప్రజలు, ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్న విషసర్పాలు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్న స్పందించని అనంత నగర పరిషత్ అధికారులు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే, నగర మేయర్, మరియు కార్పొరేటర్లు. 800 కోట్లు ఖర్చుపెట్టి నగరాన్ని అభివృద్ధి చేశాం అని గొప్పలు చెప్పుకుంటున్నారు, అభివృద్ధి అంటే ఇదేనా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ? రెండవ డివిజన్ ప్రజలు అనంతపురం జిల్లా జనసేన పార్టీ దృష్టికి తమ స్థానిక సమస్యలు తీసుకొనిరాగా అనంతపురం జిల్లా కలెక్టర్ ని కలిసి వినపత్రం అందించి, కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను, సమస్యను వివరించి ఇండ్ల మధ్యలోకి వచ్చిన డ్రైనేజ్ ఫొటోస్ ని చూపించి, కలెక్టర్ ని కాలనీలలో ఒకసారి సందర్శించి తక్షణమే యుద్ధ ప్రాతిపదిక పైన డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది. రెండో డివిజన్ కల్పన జోష్, భాగ్యనగర్, బిందెల కాలనీల ప్రజలు 12 అడుగుల ఉన్న విషసర్పాలు కాలనీలో సంచరిస్తున్నాయని, పాములు, తేళ్లు, పురుగు – పుట్ర ఇళ్లల్లోకి చొరబడుతున్నాయని దోమలు వ్యాప్తి చెంది విష జ్వరాలు వస్తున్నాయని, పందులు స్వైర విహారం చేయడం వల్ల పిల్లల అనారోగ్యానికి గురవుతున్నారని, వీధిదీపాలు కూడా సరిగ్గా వెలగడం లేదని, ఎన్నిసార్లు చెప్పినా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, నగర అధ్యక్షులు బాబురావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, నాయకులు కాయగూరల లక్ష్మీపతి, జిల్లా కార్యదర్శిలు రాపా ధనుంజయ్, సంజీవ రాయుడు, ఇండ్ల కిరణ్ కుమార్, సిద్ధూ, శ్రీమతి జయమ్మ, ఆవుకు విజయ్ కుమార్, ముప్పురి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు సదానందం, గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, దరాజ్ భాష, నగర కార్యదర్శులు లాల్ స్వామి, కుమ్మర మురళి, అంజి, సంపత్, వల్లంశెట్టి వెంకటరమణ, ఆకుల అశోక్, నెట్టిగంటి హరీష్, వీరమహిళలు శ్రీమతి అనసూయ, శ్రీమతి దాసరి సరిత, నాయకులు ఎం.సి.బాలన్న (అడ్వకేట్) ఎస్. నజీర్, విజయ భాస్కర్, హిద్దు, నజీమ్, శ్రీహరి, బళ్లారి అనిల్, వంశీ, విజయ రాయల్, నౌషాద్, సాదిక్, శిక్ష, కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.



## చెల్లె కోటేశ్వరయ్య పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: చిత్తూరు, చెల్లె కోటేశ్వరయ్య ఎంఈఓ గా పదవీ విరమణ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య మరియు గుబులవారిపల్లి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఐరాల మండలాధ్యక్షుడు కక్కే పురుషోత్తం ప్రధాన కార్యదర్శి వాసు రాయల్ కార్యదర్శి రెడ్డప్ప మరియు మాజీ వార్డు మెంబర్ చంద్రమౌళి, మోహన్ రాయల్ మరియు గుబులవారిపల్లి గ్రామ ప్రజలు మరియు దామలచెరువు జనసైనికులు యాదిగిరి వారి పల్లి గ్రామ ప్రజలు మరియు జనసైనికులు బంధువులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

## జిల్లెల కమలావతి కుటుంబాన్ని పరామర్శించిన జనసేన



శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం, సఖినేటిపల్లి మండలం కేశవదాసుపాలెం గ్రామానికి చెందిన జిల్లెల కమలావతి కాలం చేశారు. వారి యొక్క పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన రాజోలు నియోజకవర్గం జనసేన నాయకులు డాక్టర్ రమేష్ బాబు, జనసేనపార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దిరిసాల బాలాజీ, జనసేన నాయకులు పినిశెట్టి బుజ్జి, సఖినేటిపల్లి మండల అధ్యక్షులు గుబ్బల ఫణికుమార్, జనసేన నాయకులు ఉండపల్లి అంజి, మాలే కాళిదాసు, జిల్లెల రక్షక్ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

గురువారం, 01 ఫిబ్రవరి 2024









## ఇళ్ళ స్థలాలు ఎవ్వరికీ ఇచ్చారు! అర్హులకా? వైసీపీ కార్యకర్తలకా?

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం: తొట్టంబేడు మండలం, కాసరం గ్రామంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. పూల వర్షంతో, మంగళ వాయిద్యాలతో వినుతకి జనసైనికులు స్వాగతం పలికారు. గ్రామంలో ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. మరియు ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలను, దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో జనసేన ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. గ్రామంలో త్రాగు నీరు సదుపాయం లేదు, సి సి రోడ్డు లేవు, స్ట్రీట్ లైట్లు లేవు, డ్రైనేజ్ కాలువల నిర్మాణం అస్సలు లేదని తెలిపారు. అర్హులైన వారికి ఇంటి స్థలాలు ఇవ్వలేదు అని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని వినుత ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంఛార్జి పేట చంద్ర శేఖర్, ఉపాధ్యక్షుడు శివ, ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, జనసైనికులు శ్రీనివాసులు, మునిరాజా, నాయకులు, దండి రాఘవయ్య, తోట గణేష్, కావలి శివకుమార్, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, లక్ష్మి, శారద, సురేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## పోరాటం ఫలితాన్ని ఇస్తుంది

శతఘ్ని న్యూస్: ముధోల్, గత కొన్ని సంవత్సరాలుగా వికలాంగుల సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేయడం వల్లే నేడు నియోజకవర్గంలోని భైంసా ఏరియా ఆసుపత్రిలో సదరం క్యాంపు నిర్వహించారు. వికలాంగుల సంఘం జిల్లా నాయకులు బురుగుల రాజు, జనసేన పార్టీ నాయకుల అండదండలతో కలెక్టర్ ఆఫీస్, డిఅర్.డి.ఏ, మరియు వైద్య ఆరోగ్య శాఖలకు వికలాంగుల సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు సదరం క్యాంపులో కేవలం అతి తక్కువ మందికి మాత్రమే చూస్తున్నారు. కాని కనీసం 200 మంది వికలాంగులకు అవకాశం కల్పించాలి. అదేవిధంగా అన్ని రకాల డిసబుల్టిలకు పరీక్షలు నిర్వహించి డాక్టర్లను కేటాయించాలి. అప్పుడు నియోజక వర్గంలో వికలాంగులందరికి న్యాయం జరుగుతుంది. ఇంక భవిష్యత్తులో వికలాంగుల పెన్షన్ పెంపు కోసం, ఉచిత బస్ సౌకర్యం, 35 కేజీల బియ్యం, చట్ట సభల్లో రిజర్వేషన్, వివక్ష తదితర డిమాండ్ల సాధన కోసం నిరంతరం పోరాటాలు చేయడానికి మీ అందరి సహాయ సహకారాలు ఉండాలని కోరుతున్నాం.

## రాజకీయ కబంధ హస్తాల చెరనుంచి మిస్సమ్మ కాలని వాసులకు విముక్తి కలిగేనా..?



శతఘ్ని న్యూస్: అనంతపురం, జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ మహిళా కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటమంతి కార్యక్రమంలో భాగంగా 17వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని స్థానిక 30వ డివిజన్ అరవింద్ నగర్ మిస్సమ్మ కాలనీలలో పర్యటించి ఇక్కడ స్థానిక ప్రజలనుంచి పలు సమస్యలను తెలుసుకొని ఈ విధంగా మాట్లాడారు. ఈ కాలనీలో ఏ మహిళను అడిగిన ఏ ఇంటికి వెళ్ళినా వారు చెప్పే మాట ఒకటే అని గత 40 సంవత్సరాల నుంచి ఇక్కడ జీవనం సాగిస్తున్నాము అయినప్పటికీ మాకు ఇళ్ల పట్టాలు ఇవ్వలేదని రాజకీయ నాయకుల వత్తిల్లతో ఇక్కడ భయం భయంగా బ్రతుకుతున్నామని అంటున్నారని ఇక్కడ దాదాపు 870 కుటుంబాలు నివాసం ఉంటున్నారని వీరికి ఇళ్ల పట్టాలు లేకపోవడంతో ప్రభుత్వం వీరిని పట్టించుకోక తీవ్ర మౌలిక సదుపాయాల కొరతతో బాధపడుతున్నారని రోడ్లు, మురుగుకాలువల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వీరి సమస్యల పరిష్కారానికి జనసేన టీడీపీ ఉమ్మడి ప్రభుత్వ స్థాపన అనంతరం కచ్చితంగా చర్యలు తీసుకోని ఇక్కడ ఉన్న ప్రతి ఒక్క నిరుపేదకు ఇళ్ల పట్టాలు మంజూరు అయ్యేలా చేసి రాజకీయ కభంద హస్తాల చెరనుంచి మిస్సమ్మ కాలనీని రక్షిస్తామని కచ్చితంగా ప్రతి ఒక్కరూ జనసేన టీడీపీ ప్రభుత్వ స్థాపనకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు శ్రీదేవి నాగేంద్రమ్మ గంగారత్నమ్మ 30వ డివిజన్ ఇంచార్జ్ రాజేష్ నాయుడు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నల్లా నరసింహారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన డి.ఎం.ఆర్ శేఖర్



శతఘ్నిన్యూస్:అమలాపురం: వానపల్లి పాలెం గ్రామానికి చెందిన నల్లా నరసింహారావు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని అమలాపురం జనసేన పార్లమెంటరీ ఇంఛార్జి డి.ఎం.ఆర్ శేఖర్ పరామర్శించారు. శేఖర్ గారు నరసింహారావు కుటుంబ సభ్యులైన నల్లా సత్తిబాబుతో మరణానికి గల కారణాలు తెలుసుకున్నారు. నరసింహారావు గారు మన మధ్య లేకపోతే వానపల్లిపాలెం గ్రామానికి తీరనిలోటు అనే ఆయన అన్నారు. జనసేన అమలాపురం పార్లమెంట్ ఇంచార్జ్ డిఎంఆర్ శేఖర్ తో పాటు జనసేన పార్టీ మండల అద్యక్షులు ఆకుల సూర్యనారాయణ మూర్తి, జనసేన నాయకులు ఆర్ డి ఎస్ ప్రసాద్, గంగాబత్తుల కిషోర్, పోలిశెట్టి కన్నా, సత్తి చిన్నా, నల్లా శ్రీను, నల్లా బాలు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరిన వైస్సార్సీపీ నాయకులు


శతఘ్ని న్యూస్: సీతానగరం మండలం, సింగవరం గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకులు గుమ్మళ్ల దుర్గ సత్య వరప్రసాద్ బుధవారం సీతానగరం మండల జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన పార్టీ యువజన నాయకులు తోట పవన్ కుమార్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.





# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 01 ఫిబ్రవరి 2024


## కాకినాడ సిటి జనసేన ఆధ్వర్యంలో మేము సిద్ధం కార్యక్రమం



శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ్ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో 37వ డివిజన్ పాతబస్ స్టాండ్ ప్రాంతంలో బలసాడి శ్రీను ఆధ్వర్యంలో మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇటీవల భీంలీలో సిద్ధం అంటూ సభ జరిపారనీ దానికి తాము కాకినాడ సిటి నుండీ స్పందిస్తూ ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, కాకినాడ సిటి శాసనసభ్యుడు ద్వారంపూడిని దించేందుకు కాకినాడ ప్రజలు సిద్ధం అని తెలియచేస్తూ కార్యక్రమాలను రోజూ చేపడుతున్నామన్నారు. ఈవేళ కాకినాడలో అన్ని సామాజికవర్గాలు అన్నిప్రాంతం వాళ్ళుకూడా ద్వారంపూడిని దింపడానికి మేము సిద్ధం అని చెపుతున్నారన్నారు. ఈ వేళ ఈ ప్రాంతంలో ఎంతోమంది మత్స్యకారులు గానీ యువకులు గానీ ఉద్యోగాలు లేక వలసలు వెళ్ళిపోయారన్నారు. ఈ అయిదు సంవత్సరాల కాలంలో ద్వారంపూడి నగరంలో ఎన్ని ఉద్యోగాలు, ఉపాధి కల్పించారో చెప్పాలన్నారు, ఎన్ని ఫాక్టరీలు పెట్టారో చెప్పాలన్నారు. మీ కార్యకర్తలకు కాకుండా వేరెవరికైనా కాంట్రాక్టులు వచ్చాయా చెప్పాలన్నారు. కాకినాడ నగరం నుండీ వలసలు పోకుండా ఏమైనా చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. మీ అరాచకాలు, దౌర్జన్యాల కాలం అయిపోయిందనీ, కాకినాడ ప్రజలు మరియు తాము అందరం సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ అందరూ ఒకటే నినందిస్తున్నారనీ "మన ఊరు మన కాకినాడలోనే ఉపాధి కావాలి" అని అంటూ ఈ అయిదేళ్ళలో మీరుగానీ, మీ పార్టీ గానీ చేయని ఈ పనిని జనసేన పార్టీ 20లక్షల ఉద్యోగాలు జనసౌభాగ్య పథకం ద్వారా ఔత్సాహికులతో తామే మరికొంతమందికి ఉపాధి ఇచ్చేలా ఆ బాధ్యత తీసుకుంటుందంటూ దానికి తామందరూ సిద్ధమే అని అంటూ నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ, జిల్లా కార్యదర్శి అట్ల సత్యన్నారాయణ, బలసాడి సత్తిబాబు, మనోహర్లాల్ గుప్తా, ఆకుల శ్రీనివాస్, వాడ్రేవు లోవరాజు, వాసిరెడ్డి సత్యకుమార్, అడబాల రాజేంద్రప్రసాద్, అప్పన్న, బాబి, శేఖర్ నూకరాజు, దూరం చిరంజీవి, కంట రవిశంకర్, దారపు సతీష్, సోనీ ఫ్లోరెన్స్, దారపు శిరీష, మిరియాల హైమావతి, బట్టు లీల, బండి సుజాత తదితరులు పాల్గొన్నారు.


## బెంతు ఒరియాల దీక్షకు నటరాజ్ శాక్య సంఘీభావం




శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురం: కవిటి మండల కేంద్రంలో బెంతు ఒరియా గిరిజనులు కొనసాగిస్తున్న 35వ రోజు దీక్షలో పార్ల పద్ద గ్రామస్తులు యువత పెద్దలు పాల్గొన్నారు. బెంతో ఒరియా గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రముఖ ఆంధ్ర యునివర్సిటీ పరిశీలకుడు రిటైర్డ్ ప్రొఫెసర్ గౌరవ నటరాజ్ శాక్య వారు పలు గ్రామాలు స్వయంగా తిరిగి సామాజిక సంస్కృతి, స్థితి గతులపై ఆరా తీసి వాస్తవాలను తెలుసుకొని ఆచార్య స్తితులైయ్యారు. అనంతరం దీక్ష శిబిరానికి చేరుకొని నటరాజ్ శాక్య వారు సంఘిబావం తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బెంతో ఒరియా ప్రజలు ఇచ్ఛాపురం నియోజక వర్గంలో 25వేల జనాభా గల వీరి జీవన స్థితగతులు ఆర్థికంగా వెనుకబడిన వారని తాతలకు, తండ్రులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి ఇప్పుడు పిల్లలకు ఇవ్వకపోవడం ఆచర్యం అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కును 2003 తరువాత నిలుపుదల యే కారణం చేత నిలుపుదల చేశారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వీరి వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని తెలిపారు. బ్రిటిష్ ప్రభుత్వం నుంచి గుర్తింపు ఉందని, రేవెన్యూడిపార్ట్మెంట్ జారీ చేసిన జీఓ లు ఎన్నో ఉన్న వీరి హక్కులను కాలరాయడం అన్యాయం అని ఏటువంటి ప్రభుత్వ జీఓలు జారీ లేకుండా రెవెన్యూ అధికారులు కుల ధ్రువీకరణ పత్రాలు నిలుపుదల చేయడం రాజ్యాంగాన్ని ఖూనీ చేయడం సరికాదని వ్యక్తం చేశారు. ఆదివాసీ వాబాయోగి అసత్య ఆరోపణలు విసపు ఉద్యమ ఆలోచనలు మానుకోవాలని సూచించారు. వీరికి అన్నీ వర్గాలు మద్దతు ఇస్తున్నరని నిజమైన బెంతో ఒరియ గిరిజనులకు అన్యాయం జరగడం పట్ల న్యాయం చేయాలని నటరాజ్ శాక్య కోరారు. అనంతరం వేదవరా బిసాయి మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ మద్దతు ఉందని న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు మా ఉద్యమం ఉద్రిక్తం చేస్తామని ప్రణత్యగనికి అయిన వెనకాడ బోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాకర్ల కామేష్ ఎక్స్ ఎం పీ టీ సి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బృందావన్ సాహు, రామారావు మజ్జి, సంతోష్ సర్పంచ్ జయసేన్ బిసాయి, సెంకర్, ప్రేమ్, కృష్ణ దలై, దుదిస్టి మజ్జి, బృందావన్ బిసాయి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాపురం గ్రామంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ

శతఘ్ని న్యూస్: తుని: తొండంగి మండలం, కృష్ణాపురం గ్రామంలో జనసేన–తెలుగుదేశం, ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తుని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ యనమల దివ్య హాజరయ్యారు. గ్రామంలో ఇంటి ఇంటికి తిరుగుతూ రాష్ట్ర భవిష్యత్తుకు, మన భవిష్యత్తు కు చంద్రబాబు గ్యారెంటీ అని ప్రజలకు భవిష్యత్తు గ్యారెంటీ కర పత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి పాలనలో నిత్యవసర ధరలు పెరిగి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి నిరంకుశ విధానాలతో రాష్ట్రం ఎలాంటి అభివృద్ధి చెందలేదు. రాష్ట్రంలో అప్పులు తప్ప, అభివృద్ధి లేదు అని అన్నారు. భవిష్యత్తు బాగుండాలంటే టిడిపి – జనసేన కూటమి అధికారంలోకి రావాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ప్రజలే గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో తొండంగి మండల జనసేన పార్టీ అధ్యక్షులు బెండపూడి నాయుడు గారు, కృష్ణాపురం గ్రామ అధ్యక్షులు మాకినీడి శ్రీధర్, గ్రామ కమిటీ సభ్యులు, జిల్లా సంయుక్త కార్యదర్శి లోవరాజు, మండల ప్రధాన కార్యదర్శి నాగబాబు, తొండంగి గ్రామ అధ్యక్షులు ఎలుగుబంటి నాగు, చినయ్యపాలెం గ్రామ అధ్యక్షులు వీసం ఆనందరావు, బెండపూడి గ్రామ అధ్యక్షులు కోరుకొండ శివ, కోటనందురు మండల నాయకులు ప్రవీణ్ పెనుమాచు, మనం రవి, హరీష్, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొణతాల రామకృష్ణని మర్యాదపూర్వకంగా కలిసిన గురాన అయ్యలు



శతఘ్ని న్యూస్: విజయనగరం, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణని జనసేన నేత గురాన అయ్యలు బుధవారం విశాఖపట్నంలో ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై చర్చించడం జరిగింది.




# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

గురువారం, 01 ఫిబ్రవరి 2024









## వేములపల్లి గ్రామంలో పల్లె పధాన జనసేన

శతఘ్ని న్యూస్: నందిగామ నియోజకవర్గం: కంచికచర్ల మండలం, వేములపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన పల్లె పధాన జనసేన కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా జై – జనసేన జై జై – జనసేన అంటూ జనసైనికులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గ్రామం అంతా రమాదేవి పర్యటించారు. రమాదేవి ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేములపల్లి గ్రామ ప్రజలు స్థానిక సమస్యలను రమాదేవికి తెలియజేశారు. ఈ సందర్భంగా తంబళ్ళపల్లి రమాదేవి మాట్లాడుతూ.. ఈ వేములపల్లి గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, ప్రజలు తన దృష్టికి తీసుకు వచ్చారని, ముఖ్యంగా గ్రామంలో మంచి నీళ్ళు గత కొన్ని రోజులుగా రావడం లేదని, ఒక వేళ నీళ్ళు వచ్చినా కూడా మురికి నీళ్ళు వస్తున్నాయని, దీని వలన ఇక్కడి ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారని చెప్పి వాపోయారు. ఎస్సీ కాలనీలో అంతర్గత డ్రైనేజీ సరిగా లేదని, సిసి – రోడ్లు సరిగా లేవని, వీధి లైట్లు ఏర్పాటు చేయలేదని ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పోలీసులను చుట్టూ తన చుట్టూ ఒక వలయంలా పెట్టుకుని గ్రామాలలో "గడప గడపకు" తిరగటం కాదని, పోలీసుల వలయాన్ని ఛేదించి గ్రామాలలో గడప గడపకు తిరిగితే అప్పుడు ప్రజలు తమ సమస్యలను మీకు తెలియజేస్తారని రమాదేవి అన్నారు. వైయస్సార్ హెల్త్ క్లినిక్ ల లో సరి అయిన పరికరాలు, అత్యవసర మందులు కానీ సరిగా లేవని అన్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన – తెదేపా పార్టీలకు అండగా నిలవాలని, రాబోయే జనసేన – తెదేపా ప్రభుత్వంలో మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు" హలో ఏపీ – బైబై – వైసీపీ " అంటూ రమాదేవి జనసైనికులకు, వీరమహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సుండుపల్లిలో దిగ్విజయంగా కొనసాగుతున్న పవన్ అన్న ప్రజా బాట

శతఘ్ని న్యూస్: రాజంపేట నియోజకవర్గం: సుండుపల్లి మండలంలోని జి రెడ్డివారి పల్లి పంచాయతీలో 141వ రోజు పవన్ అన్న ప్రజా బాట కార్యక్రమాన్ని రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు సుండుపల్లె వీరమహిళ సుగుణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ, వాటిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ మండలంలోని ప్రజలు జనసేన తెలుగుదేశం పార్టీకి ప్రజలు నీరాజనాలు అర్పిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజలు జగన్ రెడ్డి పరిపాలన విసుగెత్తి ఎన్నికలు ఎప్పుడొస్తాయా అని ఎదురు చూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన టిడిపిపార్టీ మద్దతుదారున్ని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు వెంకటేశ్వరరావు, పోలిశెట్టి శ్రీనివాసులు, చౌడయ్య, చంగల్ రాయుడు, కిషోర్, జనసేన వీరమహిళలు, సుగుణమ్మ, లక్ష్మమ్మ, శిరీష, మాధవి, తదితరులు పాల్గొన్నారు.



## చెత్త మీద పన్ను వేసిన తొలి సీఎం జగన్ రెడ్డి – కోన తాతారావు



శతఘ్ని న్యూస్: గాజువాక: మౌలిక వసతులు కల్పించటంలో వైసిపి ప్రభుత్వం విఫలం అయ్యిందని జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యులు మరియు గాజువాక ఇంఛార్జ్ కోన తాతరావు అన్నారు. వైసిపి పాలనలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంపు, ఇంటి పన్నులు, త్రాగు నీరు 300 శాతం పెంపు, చివరికి చెత్త మీద కూడా పన్ను వేసిన తొలి ముఖ్య మంత్రిగా చరిత్రలో మిగిలిపోతారని ఆరోపించారు. నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుకుంటుంటే పేద, సామాన్య మధ్య తరగతి ప్రజలు కొనుక్కొనే శక్తిలేక ఇబ్బందులు ఎదురకొంటున్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి ఈ రోజు నుంచి గాజువాక నియోజకవర్గ వార్డుల్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర మొదలుపెడుతున్నాం అని జనసేన పార్టీ పిఏసీ సభ్యులు మరియు గాజువాక నియోజవర్గం ఇంచార్జ్ కోన తారావు అన్నారు. ఈరోజు 71 వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు బేతు చైతన్య కృష్ణ అధ్వర్యంలో విశ్వేవరాయ నగర్, శ్రీరామ్ నగర్, సుందరయ్య కాలని, శ్రీనగర్ ప్రాంతాల్లో పాదయాత్ర కొనసాగుతుంది. ఈ పాదయాత్రలో వార్డు నాయకులు వెలిది శ్రీనివాస్, నారెండి శ్రీనివాస్, అప్పల రెడ్డి, బాబు గారు, జనసేన పార్టీ నాయకులు కరణం కనకారావు, గడసాల అప్పారావు, తిప్పల రమణారెడ్డి, దల్లి గోవిందరెడ్డి, లంకల మురళి దేవి, యడిడ భార్గవ్, గంధం వెంకటరావు, కాద శ్రీను, మాక షాలిని, ముమ్మన మురళి, గొలగాని గోపీచంద్, చందక చిన్నారావు, గవర సోమశేఖర్, రౌతు గోవిందరావు, సంద్రాన భాస్కర్ రావు, కోన చిన అప్పారావు, గలకోటి సోమన్న, ముమ్మన మురళి, దాసరి జ్యోతి రెడ్డి, రామలక్ష్మి, ఇందిర ప్రియదర్శిని, సాడె రామారావు పాల్గొన్నారు.

## లూటుకుర్రు గ్రామపంచాయతీలో గ్రామసభ

శతఘ్ని న్యూస్: పి గన్నవరం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకంలో భాగంగా లూటుకుర్రు గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన గ్రామసభలో గ్రామ సర్పంచ్, పి గన్నవరం నియోజకవర్గ సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు, ఎంపీటీసీ నామన వెంకటేశ్వరరావు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.ఆర్.పి, ఏపీవో ఉపాధి హామీ ఫీల్డ్ ఆఫీసర్ వార్డు సభ్యులు పంచాయితీ మరియు సచివాలయం సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

